సమతల

రామాపురంలో వెనకబడిన జాతుల వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. అగ్రకులాల వారి ముఖాలు కాంతిహీనంగా మారుతున్నాయి.

యువజన సంఘం ప్రెసిడెంటుగా ఎన్నికైన కృష్ణ మెళ్ళో పూల దండలు మెరుస్తున్నాయి. ప్రెసిడెంటు ఊరేగింపులో పాల్గొన్నవారు పేదవారైనా వారి ముఖాల్లో చైతన్యం ఉట్టిపడుతూంది.

"పెసెంటు కిట్టుగోడ్కి జేయ్" అన్నాడు ఒక యువకుడు.

"జై....!" అన్నారు మిగతావారు.

"రావుడూ! అలాకాదురా అనడం. యువతరం ప్రెసిడెంటు కృష్ణగార్కి జై.... అనాలి" అన్నాడు చదువుకున్న యువకుడు.

"రావుడు చదువుకున్నవాడు కాదు రాఘవా! అన్యం పుణ్యం తెలియని అమాయకుడురా! ఆడెలా పిలిస్తే పోయిందేముంది" అన్నాడు కృష్ణ.

"యువతరం ప్రెసిడెంటు కృష్ణగారికి"

"జై.... జై...... జై....." అంటూ వీధుల్లో తిరుగుతున్నారు. ఆ జేజేలు అగ్రకులాల వారి గుండెల్లో శూలాల్లా గుచ్చుకుపోతున్నాయి. ఊరేగింపు ఎదురుగా వస్తున్న వ్యక్తిని చూచి, అవతారంగారూ! నమస్కారమండి" అన్నాడు కృష్ణ.

"ఏవిట్రోయ్ కృష్ణా? మంత్రిగారిలా పూలదండలు వేసుకుని ఊరేగుతున్నావు" అని ఈర్ష్యగా చూశాడు అవతారం.

"అవతారంగారూ! పూలదండలు మంత్రులకు మాత్రమే పరిమితం అనడం అన్యాయం. నన్ను యువతరం సంఘానికి ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారండి". అన్నాడు కృష్ణ.

"కులద్వేషాల కుళ్ళుతో కూరుకుపోతున్న ఈ గ్రామాన్ని వెలుగులోకి తీసుకువస్తావా కృష్ణా!" అన్నాడు అవతారం.

"అందుకే మా వెనకబడిన కులాలన్నీ ఏకమయి ఈ సంఘాన్ని స్థాపించింది" అన్నాడు కృష్ణ.

"కృష్ణా! ప్రెసిడెంటు భుజంగయ్యగారు ఊడలు దిగిన మర్రి చెట్టురా.

కుఱ్ఱగాలి దాన్ని ఏం కూల్చగలదు" అవతారం అన్నాడు.

"చలిచీమల ముందు కాలసర్పం ఏం చెయ్యగలదండి" అన్నాడు యువకుడు.

"అవతారంగారూ! కులమతాల పేరుతో రక్తాన్ని కాలవల్లా పారిస్తున్న రాష్ట్రమండి మనది రాజ్యాంగ బద్ధంగా మా కులాలకు నిర్ణయించిన రిజర్వేష న్లను అధికార బలంతో దూరం చేస్తున్న సర్పంచ్‌కి తగిన గుణపాఠం చెప్పటానికే ఈ యువతరం స్థాపించబడింది. ఇంక మీ అధికార దాహాన్ని నిర్మూలిస్తాం. మీ నక్కజిత్తులను ఉపయోగించి, ఆ భుజంగయ్యగారిని మా మీదకు ఉసిగొలి పేరంటే మీ మక్కెలు విరగ్గొడతాం" అని గుంపులో ఒక యువకుడు అరిచాడు

కుర్రాళ్ళ ఉద్రేకం పసిగట్టి అవతారం తప్పుకున్నాడు.

ఊరంతా ఊరేగిన ఊరేగింపు కృష్ణ ఇంటికి వచ్చింది.

తాటాకు ఇంటి అరుగుమీద నులక మంచం మీద కూర్చుని చుట్ట కాలుస్తున్న కామయ్య కిరువైపులా రెండు మేకపిల్లలు కూర్చున్నాయి. కొన్ని మేకలు అరుగుమీద, మరి కొన్ని ఇంటి ముందు ఉన్నాయి. తన వంకే మిర్రున చూస్తున్న కామయ్య చూపులను తట్టుకోలేక కృష్ణ నేలవంక చూస్తున్నాడు.

"వోరి కిట్టుగే పూన్కం వొచ్చిందేటిరా మెల్లో దండేస్కున్నావు!" అన్నాడు కామయ్య ముఖం చిట్లించుకుంటూ.

"మన వెనకబడిన కులాల యువకులందరూ కలిసి మీ కృష్ణను యువతరం సంఘం ప్రెసిడెంటుని చేశాం తాతా!" అన్నాడు ఒక యువకుడు.

"నా మనవడు ఊర్కి పెద్దోడయ్యాడన్నమాట. వోరికిట్టూ నువ్వు మనూరోళ్ళందరి కన్నా బాగా సదువుకుని ఉజ్జోగం చేసి నన్నుద్ధరిత్తావని నా రెక్కలు ముక్కలుసేసి సదివించాను. సంగాలు, సమ్మెలంటూ నీ బతుకును బుగిపాలు సేసుకోకురా!" అన్నాడు కామయ్య.

"ముస్లోడా! ఇట్టా యేదాంతం సెపుతూ మన కులం వోర్ని ఎదవర్ని సేత్తున్నావు ఇక నీ మాటలు ఇనుకోం" అన్నాడు రావుడు.

ఎదురీత

"వోరేవుడూ! పెజా పెబుత్తం, పెజా పెబుత్తం అంటూ బుజంగయ్య గోరి మీద కాలుదువ్వి అరిసేత దెబ్బలు తిన్నావు. నీకింకా బుద్దిరాలేదేట్రా!" అన్నాడు కామయ్య హేళనగా.

"తాతా ఆయాల నువ్వడ్డడకపోతే! నాయాల ఆ ......బుజంగయ్య గోరి బుర్రట్టుకొచ్చి మనకిట్నుడు గుడికాడో డేద్ను" అన్నాడు రావుడు రోషంగా.

"బుజంగయ్యగోరి బుర్ర సింబోతు బుర్రకాదురా ఎదవా! అరి బుర్రట్టు కొత్తే, ఆ రోళ్ళొచ్చి మన బుర్రలొట్టుకు పోరా!" అన్నాడు కావయ్య.

"తాతా! భుజంగయ్యగారు కొడితే మనం ఊరుకోవాలా!" అడిగాడు కృష్ణ



గంభీరంగా.

"అరి సేలో గడెత్తుకొచ్చి, తిరిగి అరిమీద ఎదుర్కుంటే ఏటి సేత్తార్రా!" అన్నాడు కామయ్య.

అందరూ తలలు వంచుకున్నారు.

"ప్రభుత్వం మన వెనకబడిన కులాల వారికి ఎన్నో సౌకర్యాలను కల్పించింది. అవి మనకు అందకుండా ఆయన అధికారంతో ఆపుచేయిస్తున్నారు. ఇక ఆయన ఆటలు సాగనివ్వకుండా చేయాలనే మేము ఈ సంఘాన్ని స్థాపించాము" అన్నాడు కృష్ణ.

"బుజంగయ్యగోరి మీద ఎదురు తిరిగి నోరెవరు బతికి బట్టకట్టలేదురా! నా మాటిని ఆ దండలు తీసెయ్యి అయి పూల దండలు కావురా! ఉరి తాళ్ళు. ఉజ్జోగం సేసుకుంటూ సల్లగా బతకరాకీట్టు!" అన్నాడు కామయ్య ప్రాధేయపడుతూ.

"తాతా! ముందుకు పోతున్న మా కాళ్ళకు బంధాలెయ్యకు. ప్రభుత్వం మనకు కల్పించిన సబ్సిడీలను మనం పొందుతూ, మన చీకటి బ్రతుకుల్లో వెలుగు నింపుకునే వీలు కల్పిస్తాను" అన్నాడు కృష్ణ తన నిర్ణయానికి తిరుగులేదన్నట్టు.

ఆ గ్రామం విసిరేయబడ్డ రాయిలా పట్నానికి దూరంగా మారుమూల ఉంది. అక్కడ అన్ని కులాలు లేకపోయినా కొన్ని కులాలు మాత్రం ఉన్నాయి. వాటిలో అగ్రకులస్తులు తక్కువైనా వారికి ధనబలం ఉన్న గురించి మిగతా కులాల వారిని చెప్పు చేతల్లో పెట్టుకుని ఉపయోగించుకుంటున్నారు. భూస్వామి భుజంగయ్య సర్పంచ్. తన మాటే వేదవాక్కని, తనను దిక్కరించిన వారికి తగిన శాస్తి జరిపిస్తుంటాడు. తరతరాలుగా తన వంశీకులవల్లే గ్రామ ప్రజలకు జీవనోపాధి కలుగుతుందని, తన పొలాల్లో కూలీ నాలీ చెబుతూ వాళ్ళ భుక్తికి మార్గం కల్పిస్తున్నానని భుజంగయ్య ఉద్దేశ్యం.

ప్రభుత్వం వెనుకబడిన కులాల వారికి కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను తన గ్రామస్తులకు ఇప్పిస్తే వారు చెప్పుచేతల్లో ఉండరని భుజంగయ్య ఆ పథకాలను తన గ్రామస్థులకు అందకుండా చేస్తున్నాడు. పేదవారు తమకు అన్యాయం జరుగుతుందని తెలిసినా, అంతా తమ ఖర్మని సర్దుకుపోతున్నారు.ఆ ఊరుని మకుటం లేని మహారాజులా యధేచ్ఛగా పాలిస్తున్నాడు భుజంగయ్య. ఆయన కుతంత్రాలను గ్రహించిన వెనకబడిన యువకులు అంతా ఏకమయ్యారు. తమకు జరిగే అన్యాయాలను అరికట్టాలంటే తమకొక నాయకుడు కావాలని నిర్ణయించుకున్నారు. బి.ఎ. పాసయి ఖాళీగా ఉంటున్న కృష్ణను యువతరం సంఘం ప్రెసిడెంటును చేశారు.

తొమ్మిది దశాబ్దాలను చూచిన కామయ్య వెనకబడిన కులాలవారికి పెద్ద తల. తమ కులవృత్తినే నమ్ముకుని మేకలను మేపుకుంటూ భార్య కాంతమ్మను, కొడుకు చంద్రుణ్ణి, కోడలు చంద్రమ్మను పోషించేవాడు. తనవారు వ్యవసాయ పనులకు కూలికి వెళ్ళి, కామయ్యకు సహాయపడేవారు. కొడుకూ, కోడలూ చదువు కోకపోయినా, వారు లోకం పోకడలను అవగాహన చేసుకునే వారు. స్వాతంత్ర్యం వచ్చినా భుజంగయ్య తమను స్వతంత్రంగా బ్రతకనివ్వడంలేదని చంద్రుడు, చంద్రమ్మ గ్రహించారు. వెనకబడిన కులాలవారిని భుజంగయ్య మీదకు ఉసి గొలిపారు. తన మార్గానికి అడ్డుతగులుతున్న చంద్రుడినీ, అతనిని చంపింది చంద్రమ్మనని కోర్టులో బుజువు చేయించి, ఆమెను ఉరికంబం ఎక్కించి భుజంగయ్య అడ్డు తొలగించుకున్నాడు. అప్పటి నుంచి ఆయన గ్రామానికి సింహస్వప్నమయ్యాడు. కొడుకు కోడలు అకాలమరణాన్ని తట్టుకోలేక కాంతమ్మ కన్ను మూసింది. ఆ ముగ్గురు చావులను చూచిన కామయ్య గుండె రాయి చేసుకున్నాడు. కొడుకు కోడలు యిచ్చిపోయిన అయిదు సంవత్సరాల కృష్ణను పెంచి పెద్దచేశాడు కామయ్య.

"కృష్ణ ఇక్కడ ఉంటే గత స్మృతులు ఆ పసిహృదయాన్ని గాయపరచి, అతనిని రాక్షసుడుగా మార్చి

భుజంగయ్య మీదకు ఉసి గొలుపుతాయి. అతనిలో భుజంగయ్యపై క్రూరత్వం ప్రవేశించకుండా ఉండాలంటే పట్నంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లో చేర్పించు. అక్కడ బాగా చదువుకుని అభివృద్ధి లోకి వస్తాడు. ఉద్యోగం చేసుకుంటూ కృష్ణ నిన్ను సుఖపెడతాడు" అని గుర్నాథం మాష్టారు కామయ్యతో చెప్పారు. కామయ్య అందుకు అంగీకరించాడు. కృష్ణను పట్నం తీసుకువెళ్ళి ప్రభుత్వ హాస్టలులో చేర్పించారు గుర్నాథం మాష్టారు.

కృష్ణ హాస్టల్లో ఉంటూ శ్రద్ధగా చదువుతూ ప్రతి క్లాసు ఫస్టు మార్కులతో పాసవుతూ, గుర్నాథం మాష్టారు సలహాతో స్కాలర్‌షిప్‌తో బి.ఎ. పాసయ్యాడు. ఉద్యోగం అన్వేషణలో ఉన్న కృష్ణను యువజన ప్రెసిడెంట్‌గా చేశారు. అతను అయితే తమకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టి, భుజంగయ్య కళ్ళు తెరిపిస్తాడనే ఆశతో ఉన్నారు గ్రామ ప్రజలు.

పురాతనమయిన రెండంతస్థులభవనం వీధి అరుగు మీద మడత కుర్చీలో వెనక్కి జారబడి కాలుమీద కాలువేసుకుని కూర్చున్నాడు భుజంగయ్య. 'తాను కాల్చే' చుట్ట పొగ మేఘాలను సృష్టించేది. ఇప్పుడు చెదిరిపోతుందేమిటబ్బా! అని అనుకుంటున్నాడు. ఆయన భార్య లోపల ఇంటిపనిలో లీనమయింది. కొడుకు నరేంద్ర కాలేజీలో లెక్చరరు ఉద్యోగం చేస్తూ పట్నంలో కాపురం పెట్టాడు. అతనికి తండ్రి నడవడిక నచ్చక, తండ్రి అంటే అయిష్టతతో ఉంటున్నాడు. నరేంద్ర భార్య పేరు కమల. ఆ ఇరువురికి కలిగిన సంతానం అపరంజి, శ్యామ్. అపరంజి బి.కాం., శ్యాం బి.ఎ. చదువుతున్నారు. ఆ అక్కా తమ్ముడు కాలేజి శెలవులకు గ్రామం వచ్చి, తాతా, నాయనమ్మ దగ్గర గడుపుతుంటారు. తన తాతయ్య చేసే అక్రమాలను అరికట్టటానికి యువతరం వాళ్ళు సంఘం పెట్టుకున్నందుకు అపరంజి ఆనందపడింది. లోపల నుంచి వచ్చిన అపరంజి భుజంగయ్య దగ్గర నిలబడి, "తాతయ్యా! మారే కాలంతోపాటు మనమూ మారాలి. పాతకాలపు పెత్తందారి అక్రమాలు ఇక మీదట సాగవు" అంది.

"గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్టుగా ఉంది నీ వ్యవహారం. సింహం ముందా కుందేళ్ల కుప్పిగంతులు.", అన్నాడు భుజంగయ్య గంభీరంగా.

"నీవు మారకపోతే సింహంకాదు కదా, గ్రామ సింహానికున్న విలువకూడా నీకు దక్కనివ్వరు."

"ఇలాంటి కబుర్లు విని నా తల నెరిసిపోయింది."

"తలుపులు వేసి కొడితే పిల్లి కూడా పులై కళ్ళు పీకేస్తుంది. ఇక నైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తూ మసులుకో తాతయ్యా!"

"నీకు చదువు చెప్పించినందుకు పాఠాలు బాగా అప్పచెపుతున్నావు. ఈ మాటలు మీ నాన్నతో కూడా అను."

"ఎవరి కర్మకు ఎవరు కర్తలు. అనుభవం మీద కాని మీకు తెల్సిరాదు" కోపంగా లోపలికి వెళ్ళింది అపరంజి.

భుజంగయ్య దగ్గరకు వచ్చిన వారు బల్లమీద కూర్చున్నారు.

"విశేషాలేమిటండీ! అడిగారు భుజంగయ్యగారు.

గ్రామాన్ని ఉద్ధరించాలని ఆ కిట్టుగాడిని యువజన సంఘం ప్రెసిడెంటును చేసినప్పటినుండి వెనకబడిన జాతులోళ్ళకి పట్టపగ్గాల్లేకుండా ఉందండి" అన్నాడు ఒకాయన.

"ఇటువంటి సంఘాలు మనం ఎన్ని చూడలేదు." అన్నాడు భుజంగయ్య మీసం మీద చెయ్యివేసి.

"మొక్కను మొక్కలోనే వంచకపోతే అది మానయితే వంగదండి. వాళ్ళ మీద మీరు తగిన చర్య తీసుకోకపోతే ఇక నుంచి వాళ్ళ ముందు మనం తలవంచ వలసిందేనండి" అన్నాడు ఇంకొకాయన భయంగా.

"వాళ్ళను సామాన్యంగా చూడకండి. అందరూ చదువుకుని, లోకం పోకడలు తెలుసుకున్న యువకులండి" అన్నాడు మరొకాయన.

"అవతారం మవునంగా ఉన్నావేమిటయ్యా! కుర్ర సంఘాన్ని చూచి భయపడుతున్నావా? ఏమిటి" అడిగారు భుజంగయ్యగారు.

"అదేమీ కాదండి"ఇన్నాళ్ళులా కుర్రకారు గురించి ఘాటుగా భుజంగయ్యతో చెబితే, చాటుగా దొరికినప్పుడు తొక్కలూడకొడతారని అవతారానికి భయంగా ఉంది.

"కామయ్యగాడు మనవణ్ణి బాగా చదివించి మీ మీదకు ఉసిగొల్పి పాత పగను తీర్చుకోవాలనుకుంటున్నాడండి" అన్నారు ఇంకొకాయన.

"వాడు కొడుకు కోడలను నా మీదకు ఎదురు తిరిగేలా చేశాడు. వాళ్ళేమయ్యారు. వీడూ అదే అవుతాడు" అన్నారు భుజంగయ్యగారు గంభీరంగా

రాజేష్ ఔదార్యం!

తన సొంత నిర్మాణ సంస్థనుంచి విడుదలౌతున్న "జయ్ శివశంకర్" చిత్రంలో రాజేష్‌ఖన్నా జర్నలిస్టు పాత్ర పోషిస్తున్నప్పటికీ తన వ్యక్తిగత విషయాలను ఎవరైనా బహిరంగ పరిచినా పట్టించుకోవటంలేదు. ఈ చిత్రంలో తన ప్రస్తుత పరిస్థితిని రచయిత చిత్రీకరించినా, అతనితో తనకున్న స్నేహంకారణంగా దాన్ని అంత తీవ్రంగా పరిగణించటంలేదు రాజేష్‌ఖన్నా. నిజాలను ప్రజలకు తెలియజేయటమే జర్నలిస్టు ధర్మం. ఆ ధర్మాన్ని తప్పకూడదుకదా! అని సరిపెట్టుకుంటున్నాడు. ఆహో....ఏమి ఉదార స్వభావుడు!

బ్రేక్‌ఫాస్ట్ సెంచరీ

అసంతృప్తి జ్వాలల్లో
అలంకార దీపాలు,
నిరంకుశ పాలనలో
నిరవధిక సమ్మెలు!
ప్రజాస్వామ్య రాజ్యంలో
పగా ప్రతీకారాలు,
ప్రజాహిత పత్రికల్లో
పచ్చి నిజాల ప్రచురణలు!
అక్షరజ్ఞానం లేని అయోగ్యుల
అధికార ప్రసంగాలు,
విజ్ఞానాన్ని వెలకట్టే, దేశభవితవ్యాన్ని
వెలకట్టే విజ్ఞానవంతులు!
ఓట్లకోసం పొట్లుపడే
ప్రజా ప్రతినిధులు,
సీట్లకోసం సిగపట్లు పట్టుకునే
ప్రతిపక్ష నాయకులు.

కట్నాల కురుక్షేత్రంలో పోరును
సాగించే 'కన్నె' పిల్లలు,
కాసుల కలవరంతో కొట్టుమిట్టాడే
నవ 'యువ' వైతాళికులు!
ఫేషన్లమోజు పరంపరలో
అమెరికన్ స్టైల్ విన్యాసాలు,
ఫిక్షన్‌కింగ్‌ల ఫిక్టింగ్‌లో
ఏషియన్ స్టైప్ విలాసాలు!
కాలేజీ కుర్రాళ్ళ ఖలేజాలో
ఖబడ్దార్ కబుర్లు,
టీనేజీ గర్ల్స్ హృదయాల్లో
బ్రేక్‌ఫాస్ట్ సెంచరీ భావాలు!

-గడిజాల శ్రీ సూర్యానంద్

ఎదురీత

చూస్తూ.

అందరూ నవ్వుకున్నారు. వారి నవ్వులకు అంతరాయం కలిగినట్లు ఒకే సారి ఆగిపోయాయి మేకల్ని తోలుకువస్తున్న కామయ్యని చూసి.

"దండాలయ్యగోరూ!" అని కామయ్య భుజంగయ్య వంక చూస్తూ చేతులు జోడించాడు.

"మీ కిట్టిగాడు యువతరం సంఘానికి ప్రెసిడెంటు అయ్యాడట" అన్నారు భుజంగయ్యగారు అహంభావంగా చూస్తూ.

"కుర్రోళ్ళంతా కలిసెట్టా రటయ్య గోరూ! నానెంత జామాడినా అళ్ళు నా మాటలు ఇనుకోవడం లేదయ్యా! ఎన్ని గొరిపోతులు కలిసి కొండను ఢీకినా కొండ కేటవుద్దయ్యా!" అని చెప్పి కామయ్య మేకల్ని తోలుకుని వెళ్ళిపోయాడు. వాళ్ళు తన మనవడు గురించి ఏదో పన్నాగం పన్నుతున్నారు. కృష్ణకు ఏ ప్రమాదం వాటిల్లకుండా చూడమని కామయ్య భగవంతుడి వేడుకున్నాడు. కామయ్య మేకలను మామిడి తోట కట్టవరకు మళ్ళించాడు. అతను తోటలోకి చూస్తున్నాడు. మామిడితోటలో ఉన్న పాకలోపలి నుంచి బయటకు వచ్చిన శ్యామ్, నీలవేణి కామయ్యను చూచి సిగ్గుతో తలదించుకున్నారు. కామయ్య వాళ్ళ ఉనికిని గ్రహించి, అమ్మాయిగోరూ! పెళ్ళీడకొచ్చిన మీరు ఇట్టా సెడుతిరుగుళ్ళు తిరుగుతుంటే మీ బతుకు బుగ్గిపాల వుద్ది. మీ తాతయ్యగోరికి తెలిత్తే ఆరి గుండె ఆగిపోద్దమ్మా!" అని మందలించాడు.

"మమ్మల్ని చూచినట్టు మేస్టారుతో చెప్పేవంటే నీ బుర్ర పగలకొడతాను" అని శ్యామ్ కోపంగా చూశాడు.

"బావూ! మీ లచ్చనాలన్నీ తాతయ్యగోరివేనని నాకు తెల్సు" అన్నాడు కామయ్య.

శ్యామ్, నీలవేణి చెరోవైపూ వెళ్ళిపోయారు.

రోజులు గడుస్తున్నాయి. యువజన సంఘం ద్వారా గ్రామంలో కృష్ణ, రోగాలతో బాధపడేవారిని పట్నం ఆస్పత్రిలో ఎడ్మిట్ చేయించి చికిత్స చేయిస్తున్నాడు. వృద్ధులకు, విధవలకు ప్రభుత్వం ద్వారా లభించే పెన్షన్లను వచ్చేలా చేస్తున్నాడు. సబ్సిడీ పథకాల ద్వారా పేదవారికి బ్యాంకులలో అప్పులు మంజూరు చేయిస్తున్నాడు. తమ గ్రామస్థులకేకాక చుట్టుప్రక్కల గ్రామాలవారికి కూడా సంక్షేమ పథకాలు పూర్తిగా అందేటట్లు చేస్తున్నాడు కృష్ణ. అతను తమ మీద చూపుతున్న శ్రద్ధకు అందరూ అభినందిస్తున్నారు. కృష్ణ వల్ల పేదలు సుఖపడుతుంటే కామయ్యకు ఆనందంగానే ఉంది. మరో వైపు భయంగా ఉంది. నరరూప రాక్షసుడు భుజంగయ్య తన మనవడిపై ఏ అఘాయిత్యం చేయిస్తాడోనని.

కామయ్య గుర్నాధం మాష్టారుతో చెప్పి నీలవేణిని బయటకు రానివ్వకుండా చేశాడని శ్యామ్ గ్రహించి, కామయ్య బుర్ర పగలకొట్టాడు. తలకు బాగా గాయాలు తగిలిన కామయ్యకు చికిత్స చేయించాడు కృష్ణ.

"శ్యామ్ నీ తలమీద ఎందుకు కొట్టాడు" అని కృష్ణ ఎంత అడిగినా కామయ్య నిజం చెప్పలేదు, నిజంచెపితే నీలవేణి బ్రతుకు అల్లరవుతుందని. దెబ్బకు దెబ్బ తీయాలని యువకులు, కృష్ణ భుజంగయ్య ఇంటికి వెళ్ళారు. శ్యామ్ పట్నం పారిపోయాడని తెలుసుకున్నాడు కృష్ణ. "ఇటువంటి పని ఇకనుంచి జరిగిందంటే దెబ్బకు దెబ్బ తీస్తాం" అని కృష్ణ భుజంగయ్యతో చెప్పి వెళ్ళిపోయాడు.

తన పేరు చెపితే గజగజలాడే వెనకబడిన కులాలవారు తన ఇంటికి వచ్చి, తనను బెదిరించడం భుజంగయ్యకు తల కొట్టినట్లుగా అయ్యింది. తోక తొక్కిన త్రాచులా బుసకొట్టి, వాళ్ళ మీద పోలీసుకేసు బనాయించాడు. పోలీసులు గ్రామంలో వచ్చి యువతరం సంఘం సభ్యులను అరెస్టు చేసి పట్నం పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. వారి కూడా కామయ్య వచ్చాడు. సి.ఐ.గారితో జరిగిన విషయాన్ని చెప్పి, కామయ్య తలకు తగిలిన గాయాన్ని చూపించి, డాక్టరు సర్టిఫికెట్టు చూపించాడు కృష్ణ.

సి.ఐ.గారు ఇరుపక్షాల వారు చెప్పిన మాటలు విన్నాడు.

"పాలకులు తప్పులు చేసి, తమ తప్పులను పోలీసు వారి ద్వారా కప్పి పుచ్చుతూ, డిపార్టుమెంటుకు తలవంపులు తెస్తున్నారు. ముసలివాని తలపగలకొట్టి తిరిగి వాళ్ళ మీద పోలీసు కేసు పెట్టారు. ఇటువంటి తప్పుడు కేసులు మళ్ళీ పెట్టారంటే మిమ్మల్ని అరెస్టు చేయవలసి ఉంటుంది" అని భుజంగయ్యను తీవ్రంగా మందలించారు సి.ఐ.గారు.

తన పేరు చెపితే గడగడలాడుతూ పనిపూర్తిచేసే పోలీసు అధికారి తనను మందలించడం భుజంగయ్యకు అవమానంగా ఉంది. తాను ఒక మెట్టు దిగినట్టు కృష్ణ ఒక మెట్టు ఎక్కినట్టుగా బాధపడుతున్నాడు భుజంగయ్య.

నీలవేణికి నెల తప్పిందని తెలియగానే గుర్నాధం మేష్టారుకి బీపీ పెరిగి కాలూ, చెయ్యి పట్టు తప్పాయి. ఆయన్ని యువతరం సభ్యులు పట్నం తీసుకువెళ్ళి జనరల్ ఆస్పత్రిలో ఎడ్మిట్ చేశారు. నీలవేణి గర్భవతి కావటానికి కారణం భుజంగయ్య మనవడని ఊరంతా ప్రాకిపోయింది. యువజన సంఘంవారు భుజంగయ్య దగ్గరకు వచ్చారు.

"భుజంగయ్యగారూ! మీ మనవడు శ్యామ్ నీలవేణిని నమ్మించి మోసగించాడు. ఆమె గర్భవతి అయింది. ఇక ఆమెను ఎవరు వివాహం చేసుకుంటారు. శ్యామ్‌కు, నీలవేణికి పెళ్ళి జరిపించాలి." అన్నాడు కృష్ణ.

"చెడు తిరుగుళ్ళకు అలవాటుపడిన ఆ అమ్మాయిని ఎవరు గర్భవతిని చేశారో ఎవరు చెప్పగలరు. నా మనవడివల్లే అది గర్భవతి అయిందని నమ్మకం ఏమిటి. అదీకాక మా రెండు కులాలు వేరు వేరు కులాలు. ఈ విషయంలో నా మనవడి జోలికి వచ్చేరంటే నేనూరుకోను." అని భుజంగయ్య కళ్ళెర్ర చేశాడు.

నీలవేణిని తీసుకుని యువజన సంఘంవారు పట్నం వెళ్ళారు. నరేంద్రను కలుసుకుని, జరిగిన విషయాన్ని చెప్పాడు కృష్ణ.

నరేంద్ర, అతని భార్య విమల, కూతురు అపరంజి ఆలోచనలో పడ్డారు. తమ కొడుకు వల్ల మరో అమ్మాయి జీవితం నాశనం కాకూడదని, ఆమె ఏ కులస్తురాలయినా ఆ ఇద్దరికి వివాహం జరిపించాలని విమల, అపరంజి నరేంద్రతో చెప్పారు. గుర్నాధం మాష్టారు అంగీకారంతో శ్యామ్‌కు, నీలవేణికి వివాహం జరిపించాడు నరేంద్ర. ఆ వివాహానికి రమ్మని పిలిస్తే భుజంగయ్య వెళ్ళడం మానివేశాడు. ఆయన వెన్నెముక విరిగినంత బాధ కలిగింది. తీరని అవమానం పొందాడు. కృష్ణ మీద మరింత ద్వేషం రగులుకుంది.

వరకట్నం పూర్తిగా ఇవ్వలేదని అవతారం కోడల్ని పుట్టింటి దగ్గర వదిలేశాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న యువతరంసంఘంవారు అవతారం కోడలను తీసుకువచ్చి, "ఈమెను కట్నం పూర్తిగా తేలేదనే సాకుతో హింసించారంటే, మీ తండ్రీ కొడుకులను జైలులో పెట్టిస్తాము" అని చెప్పి, ఆ అమ్మాయిని భర్తతో కలిపారు.

వెనకబడిన కులస్థురాలు ఎరకమ్మ కన్యగా ఉండగా భుజంగయ్య ఆమెను చేరదీశాడు. ఆయనకు ఎరకమ్మ ఇద్దరు కొడుకులను కన్నది. తరువాత ఆమెను భుజంగయ్య వదిలేశాడు. ఆమెను పుట్టింటివారు చేరనివ్వలేదు. ఎరకమ్మకు జరిగిన అన్యాయాన్ని చూచిన గుర్నాధం మాష్టారు ఆమె, పిల్లల్ని అనాధ శరణాలయంలో జేర్పించారు. ఎరకమ్మ కూలిపనులు చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తుంది. ఆమె కృష్ణ దగ్గరకు వచ్చి తన పరిస్థితిని చెప్పి ఏడ్చింది. ఆమె దీనస్థితికి జాలిపడిన యువతరం సభ్యులు ఎరకమ్మ కొడుకులకు భుజంగయ్య ఆస్తిలో భాగం రాబట్టాలని కృష్ణకు చెప్పారు. కృష్ణ పట్నం వెళ్ళి, లాయరుతో ఎరకమ్మ సంతానం గురించి చెప్పాడు. "కన్యను చేరదీసిన వ్యక్తికి పుట్టిన మగ సంతానానికి ఆ వ్యక్తి ఆస్తి మీద హక్కు ఉంటుంది" అని ప్లీడరు కృష్ణతో చెప్పారు.

యువతరం సంఘంవారు ఎరకమ్మను తీసుకుని భుజంగయ్య ఇంటికి వచ్చారు. ఆయన కొడుకుతోపాటు సమానంగా ఎరకమ్మ కొడుకులకు ఆస్తి వాటా పంచకపోతే తమ సంఘం ద్వారా ఎరకమ్మ కొడుకుల చేత కోర్టులో దావా వేయిస్తామని భుజంగయ్యతో చెప్పాడు కృష్ణ. ఆ మాటలు భుజంగయ్య మీద పిడుగుపడ్డట్టయింది. కృష్ణ అన్నంత పనిచేస్తాడని, కోర్టుకెక్కితే తన పరువు పోతోందని గ్రహించిన భుజంగయ్య తనకు పుట్టిన ఎరకమ్మ ఇద్దరి కొడుకులకు చెరో ఐదెకరాల మాగాణి వ్రాశాడు.

యువతరంగా వెలసి, గ్రామానికి వెలుగు తీసుకువస్తూ, మరోవైపు భుజంగయ్య కోరలను అణచివేస్తున్న కృష్ణ ఔదార్యానికి అందరూ మెచ్చుకుంటున్నారు. తన అక్రమాలను ఒక్కొక్కటి వెతికి తనను దెబ్బతీస్తూ, అవమానపరు



నిత్య జీవితంలో కెమిస్ట్రీ

కీటకాలమీద రసాయనిక పదార్థాలు

కీటకాలు తమ పరిసరాలలో వున్న కొన్ని రసాయనిక పదార్థాలను గుర్తించడం ద్వారా తమ ప్రవర్తనను మార్చుకుంటాయి. ఈ రసాయనిక పదార్థాలను "సిగ్నలింగ్ కెమికల్స్" లేక "సెమియో కెమికల్స్" అని అంటారు. కీటకాలను ఆకర్షించే పదార్థాల కోసం అన్వేషణ ఈ శతాబ్దం మొదట్లోనే ప్రారంభమైనప్పటికి, 1960 దశాబ్దం దాకా తొలి పదార్థం "బాంబికాల్" యొక్క గుర్తింపు, ఉత్పత్తి సాధ్యం కాలేదు. ఈరోజు మాస్ స్పెక్ట్రోమెట్రి, గాస్ క్రోమటోగ్రఫీ మొదలైన ఆధునిక పద్ధతుల సాయంతో "సెమియో కెమికల్" యొక్క నిర్మాణాన్ని కొద్ది నెలల్లోనే కనుక్కోవచ్చు. వీటిని కీటకాలను ఆకర్షించే ఎరలుగా కీటకాలను పారద్రోలడానికి ఉపయోగించవచ్చు. "సెమియో కెమికల్స్"ను రెండు గ్రూపులుగా విభజించవచ్చు. ఒకే వర్గానికి చెందిన జీవుల మధ్య పనిచేసే రసాయనాలను ఫిరోమోన్స్ అంటారు. భిన్నవర్గాల మధ్య పనిచేసే రసాయనాలను "అల్లెలో కెమిక్స్" అంటారు. "అల్లెలో కెమిక్స్"ను అల్లోమోన్స్, కైరోమోన్స్ అని రెండు విధాలుగా విభజిస్తారు. అల్లోమోన్స్ రసాయనాన్ని విడుదలచేసే వర్గానికి ఉపయోగపడతాయి. కైరోమోన్స్ రసాయనాన్ని స్వీకరించే వాటికి ఉపయోగపడతాయి. చాల సెమియోకెమికల్స్ అనేక విధాలుగా ప్రవర్తిస్తాయి. తేనేటిగలు పుష్పాల నుండి వచ్చే సువాసనలచే ఆకర్షించబడి వాటిలోని మకరందాన్ని గ్రహిస్తాయి. అదే సమయంలో తేనెటీగల మూలంగా పుప్పొడి వ్యాపించడం వల్ల పువ్వులకు మేలు కలుగుతుంది. ఈ సందర్భంలో పూల వాసనలు అల్లోమోన్స్‌గా, కైరోమోన్స్‌గా రెండు రకాలుగా వ్యవహరిస్తాయి. అలాగే ఒకే పదార్థం భిన్నవర్గాలలో భిన్న చర్యలకు దోహదమవుతాయి. ఉదాహరణకు డై హైడ్రో ఆక్టినొడియొలైడ్, ఆక్టినిడిన్ అనే రసాయనాలు రెండూ రాణిచీమ ఫిరోమోన్స్‌గా, పిల్లలలో జత కట్టే స్వభావానికి సంబంధించిన రసాయనాలుగా వ్యవహరిస్తాయి. చాలా మందికి సెమియో కెమికల్స్ అంటే కీటకాల లైంగిక చర్యలకు సంబంధించిన ఫిరోమోన్స్ అనే అభిప్రాయం ఉంది. బాష్పస్థితిలో వుండే ఈ రసాయనాలు స్త్రీ కీటకాలచే విడుదల చేయబడి మగకీటకాలను సంయోగానికి ఆకర్షించడానికి ఉపయోగపడతాయి. ఫిరోమోన్స్‌లో జాడను కనుక్కోవడానికి, సరిహద్దులను గుర్తించడానికి, ప్రమాదాన్ని సూచించడానికి ఎన్నోరకాలు ఉన్నాయి. చీమలు, తేనెటీగలు, కొన్ని క్షీరదాలతో విధేయత, యవ్వన దశను త్వరితం చెయ్యడం, ఉత్పత్తిని అణచివేయటానికి సంబంధించిన ఫిరోమోన్స్ ఉన్నాయి. ఫిరోమోన్స్ కీటకాలను నియంత్రించడానికి అదుపు చేయడానికి బాగా ఉపయోగిస్తాయి. ఫిరోమోన్ ఎరగా ఉపయోగించి జిగురుగా ఉన్న "ట్రాప్స్" సహాయంతో పేడ పురుగులను, చిమ్మట పురుగులను పట్టుకొని నిర్మూలిస్తారు.

-మహావాది రాయలు

ఎదురీత

స్తున్న కృష్ణను భుజంగయ్య భుజంగంలా ఎప్పటికయినా కాటువేయాలని నిర్ణయించుకున్నాడు. దానికి పర్యవసానంగా

ఒకనాటి అర్ధరాత్రి కామయ్య ఇల్లు అగ్నిమంటలకు ఆహుతైపోయింది. ఆ మంటల్లో కృష్ణ, కామయ్య కాలిపోయారని తెలిసి ఆ సంఘటన అందరికీ కన్నీరు తెచ్చింది. కొందరు పైకి వినిపించేలా ఏడుస్తున్నారు.

ఈ పని భుజంగయ్యే చేయించి ఉంటాడని గ్రహించిన జనమంతా ఆగ్రహావేశాలతో "నరరూప రాక్షసుడువంటి ఆ ... భుజంగయ్యను సజీవ దహనం చేయాలని" అనుకుంటూ కిరసనాయిలు సీసాలతో భుజంగయ్య ఇంటివైపు పరుగులుతీశారు.

పొరుగూరు తగువు విప్పటానికి వెళ్ళి వచ్చిన కృష్ణ ఇంటితోపాటు తాతయ్య కూడా కాలిపోయాడని తెలుసుకుని కుప్పలా కూలిపోయాడు. తల్లిదండ్రులను చంపించి, తనను పెంచి పెద్దచేసిన తాతను అగ్నికి ఆహుతిచేసిన భుజంగయ్యను కాల్చి చంపాలని ఆవేశంతో కొరకంచు పట్టుకొని అడుగులు వేస్తున్నాడు కృష్ణ.

"దుర్మార్గుని సన్మార్గునిగా చేయాలికాని, నువ్వు దుర్మార్గుడివి కారాదు" అని చెప్పిన గుర్నాధం మాష్టారు మాటలు జ్ఞప్తికి వచ్చిన కృష్ణ చేతిలో కొరకంచు జారిపోయింది.

ఇంటిలో దాక్కున్న భుజంగయ్యను బయటకు లాక్కువచ్చి, చేతులతో తల వొక దెబ్బా కొడుతూ తమ ఆవేశాన్ని చల్లార్చుకుంటున్నారు. అంతలో కృష్ణ వచ్చి గుంపును దూసుకువెళ్ళి భుజంగయ్య మీద దెబ్బలు పడనీయకుండా అడ్డుగా నిలిచాడు.

మంటల్లో కాలిపోయాడనుకున్న తమ నాయకుడు సజీవంగా తమ మధ్య ప్రత్యక్షమవగానే వాళ్ళందరూ ఒక్కసారే ఉప్పొంగిపోయారు. కృష్ణను భుజాల మీద ఎత్తుకొని అవధులు ఎరుగని ఆనందంతో, "యువనాయకుడు కృష్ణ జిందాబాద్" అంటూ ఏక కంఠంతో అరిచారు.

"కృష్ణా! నీలాంటివారు ఊరికి ఒకరుంటే గ్రామాల్లో జరిగే అవినీతి, కుల ద్వేషాలు అరికడతారు. ప్రతి గ్రామాలలో యువత విజృంభించాలి. అప్పుడే మన గాంధీ మహాత్ముడు కన్న ఆశయాలు నెరవేరతాయి. మా తాతయ్య ఆగ్రహావేశాలకు నీ వారందరూ బలైపోయారు. ఒంటరివాడివైన నీకు నేను జంటగా ఉంటాను" అని అపరంజి కృష్ణ చెయ్యిపట్టుకుంది. ఆ జంట వంక అందరూ ఆనందంగా, ఆశ్చర్యంగా, వింతగా చూస్తున్నారు. ●